

www.gurujnanam.org

# శ్రీమద్భాగవతం ఆణిముత్యాలు

Contributor for Bhagavatam CD 2-1 to 3-1 Animutyalu : RAJESWARI.M

❖భగవంతుని అవతారాలు మనందరిని తరింపచేయడానికి , అనుగ్రహించడానికి అని వింటే భాగవత కధాసాఫల్యం పొందినట్లే.

❖అవతారాలన్నీ భగవత్ తత్త్వంని తెలియచేస్తాయి అన్న ప్రధమ సూత్రాన్ని దృష్టిలో పెట్టుకొని, అన్ని తత్త్వంలు ఆ పరతత్త్వం యొక్క వ్యక్తీకరణమే అన్నది గ్రహించాలి.

❖పురాణాలు మానసిక శాస్త్రాలు, ఎలాఅంటే హిరణ్యాక్షుని కధ, వైరభావం ఎక్కువగా మనస్సుకి పట్టే లక్షణం, కానీ ఆ వైరభావముతో పట్టుకున్నది భగవంతుడుని, క్రమ క్రమముగా సాధనతో పరిపూర్ణ ఐక్యత, మోక్షం పొందేడు. భావం ఏదయినా అన్వేషణ భగవంతుని కోసం కదా.

❖కామ క్రోధాలు ఉత్పన్నమౌతాయి రజోగుణ, తమోగుణాల వలన, అందువలనే భగవంతుని దగ్గర ఉండడానికి అర్హత లేదు, సత్వ గుణం భగవంతుడుని రప్పించుకొంది.

❖ధర్మమును ధరించువాడు విష్ణువు. ధర్మము, యశస్సు, శ్రీ , జ్ఞానవైరాగ్యాలు భగవద్ లక్షణాలు. ఆ భగవంతుని కథయే భాగవతం.

❖నారాయణ సంకల్పాన్ని భూమిపై ప్రవర్తింపచేసే ఋషిశక్తి నారదుడు, దేవఋషి. భూమి మీద రామ, కృష్ణ అనుకోడానికి రామాయణ, భాగవత గ్రంధాలు రావడానికి కారణం నారదుడు.

❖కృష్ణుడు సనాతన దైవం, ప్రపంచాన్ని ఒక స్వరూపంగా కర్షించి పట్టుకున్నవాడు కృష్ణుడు. ప్రతి ఉపాధిని పట్టి నడిపేవాడు కృష్ణుడు.

❖శబ్ద బ్రహ్మ స్వరూపం భగవంతుడు అంటే వేదస్వరూపం.
వేదమే  భగవంతుడని శంకరులు అన్నారు.

❖భగవంతుని మీద ప్రీతి, ప్రీతితో కూడిన వైరాగ్యం కలిస్తేనే మనస్సు శుద్ధం  అవుతుంది, అప్పుడే పరతత్త్వం తెలుసుకోడానికి మార్గం ఏర్పడుతుంది.

❖మాట చమత్కారం పెద్దరికం కాదు. శాస్త్ర సంస్కారం పెద్దది.

❖తోచింది, నచ్చింది చెప్పాలంటే ఋషత్వం పొందాలి.

❖జ్ఞానంతో కూడిన వైరాగ్యం కర్దమునికి, బ్రహ్మవిద్యకి అర్హమైన వివేక వైరాగ్యాలు దేవహూతికి ఉన్నాయి కాబట్టే బ్రహ్మవిద్య భోదించే నారాయణుడే కపిలునిగా , వారిరువురి కుమారునిగా జన్మించేరు.

❖కపిలుని సాంఖ్యతత్త్వం వేదసమ్మతమైన దర్శణం.

◆ఆత్మజ్ఞానం అత్యంత సూక్ష్మము. అది అందివ్వడానికి వచ్చినవాడు కపిలుడు, ఆత్మతత్త్వంని సాంఖ్యయోగంగా తల్లికి ఉపదేశం చేసేరు.

◆శుద్ధమైన జ్ఞానానికి , పరాభక్తికి భేదం లేదు.

◆జీవుడు పరతంత్రుడు, పరమాత్మ స్వతంత్రుడు.

◆ప్రపంచంతో  మనస్సుని బంధిస్తే బంధం, పరమాత్మతో మనస్సు బంధించే సంగం చేపట్టాలి,  ఆ సంగం సత్పురుషుల సాంగత్యం. అప్పుడు మనస్సుకి శుద్ధత ఏర్పడుతుంది, స్వస్వరూపం తెలుసుకోడానికి సిద్ధం అవుతాము.

◆శరణాగతితో, జిజ్ఞాసతో ప్రశ్నించిన తరువాతే జ్ఞానం చెప్పాలి.

◆మనస్సు లక్షణం సంపర్కం, అంటే అంటుకొనిపోవడం. అందుకనే, మనస్సే బంధానికి, మోక్షానికి కారణం అవుతుంది.

◆విషయచింతన పెరుగుతున్నకొద్దీ విష్ణుచింతన దూరం అవుతుంది.

◆సాధనలో ప్రాథమిక సోపానం సత్పురుషుల సాంగత్యం. సత్పురుషులు అంటే సిద్ధపురుషులు. అటువంటివారి సాంగత్యం దొరకాలని కోరుకోవాలి. సత్పురుషులుగా మనం అవ్వాలని సాధన చెయ్యాలి.

◆సత్పురుషుల లక్షణాలు ఏమిటి అంటే తితిక్ష (సహనం), కరుణ, దయ, భగవంతుని పట్ల అనన్య భక్తి, అజాతశత్రువు, శాంతి స్వభావులు, పరమాత్మ కోసం తనవారిని వదులకున్నవారు. అటువంటివారి సాంగత్యం వలన ఎటువంటి తాపాలు వుండవు. సర్వదోషాలు పోతాయి.

◆యోగమార్గం వలన చిత్తవృత్తి నిరోధించబడుతుంది.

◆ “మమ” అంటే భక్తి ,“అహం” అంటే జ్ఞానం.

◈ప్రాణాయామము వలన మనస్సుకి ఏకాగ్రత కుదురుతుంది.

◈యోగం సాయంతో భక్తి గొప్పది అవుతుంది, ముక్తి దగ్గర అవుతుంది.

◈భక్తి చాలా రమ్యమైన విషయం. భక్తుడు కర్మలను శాస్త్ర సమ్మతమైనవే చేస్తూ, స్వభావసిద్ధంగా తన ఇంద్రియాలను భగవంతునివైపు తిప్పుతాడు.

◈శరణం అంటే పట్టుకోవడం, శరణాగతి అంటే భగవంతుడుతప్ప అన్యం లేదు, అటువంటివారిని కాలం మ్రింగదు, అంటే జనన, మరణ పరంపర ఉండదు.

◈కపిలాచార్యులు చెప్పిన గీత: సాంఖ్య, యోగ, భక్తితో  సమన్వయం చేసేరు.

◈ సాంఖ్యం అంటే చక్కగా, తేటగా , సంపూర్ణంగా చెప్పబడినది.

◈అంతఃకరణలు నాలుగు:

1 . మనస్సు : సంకల్ప, వికల్పాలు చేసేది.

2 . బుద్ధి : నిత్యయాత్మకమైన రూపం.

3 . అహం : నేను అన్న వృత్తి .

4 . చిత్తం : స్మృతి రూపంలో ఉండేది.

◈భగవంతుడిని నామ, రూప , లీలలను పరిమితులతో ఆరాధించిన, పరమాత్మ అపరిమితుడు.

◈క్షరం అంటే ప్రకృతి, అక్షరుడు జీవుడు. క్షరానికి అక్షరానికి చైతన్యం ఇస్తూ, అతీతుడైనవాడు పురుషోత్తముడు, ఆయన్ని పొందితే ప్రాప్తి, అది ఎలాగో తెలుసుకొంటే యోగం, అదే పురుషోత్తమప్రాప్తి యోగం.

◈భక్తి రెండు విదాలు : సగుణ మరియు నిర్గుణ;

సగుణ భక్తి మూడు విదాలు;

1 . తామస భక్తి : పతనహేతువు,

2 . రాజస భక్తి : దుఃఖ హేతువు ,

3 . సాత్విక భక్తి : చిత్తశుద్ధి, పరమాత్మప్రీతి ఇస్తూ క్రమముగా నిర్గుణభక్తిలోకి తీసుకొనివెళుతుంది.

సగుణ భక్తిలో భగవంతుడు, భక్తుడు వేరు అన్న భిన్నభావం వుంది.

◈నిర్గుణభక్తి అంటే నిష్కపటం, భగవత్ అనుభవం, కేవలం ప్రేమ, ఏసెపములు లేక అభిన్నమైన చిత్తవృత్తితో వున్నది. నిర్గుణభక్తులు త్రిగుణాతీతులై భగవంతుని చేరుకొంటారు.

◈రజో, తమో గుణాలు ఎక్కువైనప్పుడు, సత్వ గుణం అణిగివుంటుంది.
ఉదా: రామాయణములో,రావణ, కుంభకర్ణ అధీనములో విభీషణుడు ఉన్నట్లు.
కానీ సత్వగుణం మాత్రమే రాముణ్ణి గుర్తించింది, విభీషణుని లాగ.

◈కాలానికి మరోపేరు నియతి, కాలాతీతుడు భగవంతుడు. కాలాన్ని ఎవ్వరు అధిగమించలేరు. కాలం భగవంతుని స్వరూపం. కాలం ద్వారా భగవంతుడు లోకాన్ని శాసిస్తాడు.కాలాతీతుడైన భగవంతునితో తాధాప్యం చెందడమే భాగవతం యొక్క పరమావధి.

◈జీవుడిని శుద్ధి చెయ్యడానికి, పవిత్రుడు అవడానికి, ప్రతి దశలో బ్రహ్మమును జీవుడికి గుర్తుచెయ్యడానికి, షోడశ సంస్కారాలు

( గర్భాదానం నుండి అంత్యేష్టి వరకు) శాస్త్రంలో చెప్పారు.

◈గృహవ్రతుడు ఎవరంటే భగవద్ ధర్మాన్ని, గృహస్తు ధర్మాన్ని విడిచిపెట్టి , తనదేహంతో సంపాదించుకొన్నవాటితో లంపటాలు పెట్టుకొన్నవాడు.

◈గృహస్తు ఎవరంటే ధర్మం చక్కగా చేసేవారు, పంచ యజ్ఞాలు ( దేవ,పిత్ర, ఋషి, మనుష్య, భూత) ఆచరిస్తూ, లంపటత్వంతో వున్నవారు.

◈విశ్వము దాక చూపులు పరచిన మహాఋషి మాత్రమే చెప్పగలరు మనుషులు జీవనయానం ముగిసిన తరువాత పొందే గతులు గురించి.

◈గతులు మూడు: దుర్గతి , సద్గతి , మిశ్రగతి

పరమాగతులు రెండు : క్రమముక్తి , జీవన్ముక్తి .

◈మనబ్రతుకు యొక్క అసలు నడక చెప్పింది భాగవతం.

◈నిర్గుణుడు భగవంతుడు అని చెప్పిన జ్ఞానయోగం, భక్తియోగంలో చెప్పిన భగవంతుడు ఒక్కరే.

◈అతిరహస్యమైన సాంఖ్యయోగమును అర్హత ఉన్నవారికే ఉపదేశించాలి.

◈జీవన్ముక్తి కి ఉదాహరణ : లలిత సహస్రనామ స్తోత్రం లోనిది :

" అహ మిత్యేవ విభావయే భవానీమ్"

1 . నేను ఈ విధముగా భవానీని భావిస్తున్నాను.

2 . నాలో "అహం" రూపంలో వున్న ఆత్మచైతన్యమే ఆ తల్లి, బయట ఆరాధించే దేవత కాదు.

◈భగవంతుడుకి ఆత్మకి భిన్నం లేదు. ఆత్మయే భగవంతుడు అన్న ఎరుక రావాలి. అది జీవన్ముక్త స్థితి. జీవన్ముక్తులు శుకయోగి.

❖సాత్వికభక్తి, నిర్గుణ భక్తి పండిపోయి, భగవంతుడుకు ఆత్మకి భిన్నంలేదు, ఆభగవంతుడుని ఆత్మగా ధర్శిస్తారో,ఆ స్థితి ఎక్కడో కాదు, ఈ భూమిమీదే లభింపచేసుకొన్నవారే జీవన్ముక్తులు, ఆస్థితి జీవన్ముక్తి.

❖జీవన్ముక్తి కేవలం అద్వైతం చెప్తుంది.

❖బ్రహ్మ జ్ఞాని తను బ్రహ్మంనందు నిలబడి, సంసారకర్మలతో తపిస్తున్న ప్రపంచాన్ని చూస్తాడు.

❖ఉర్వారుక మివ బంధనాత్ అన్న ఉదాహరణతో జీవన్ముక్తస్థితి వివరణ: దోసకాయ తోడిమిని పట్టుకొని ఉంటుంది. తోడిమిలో దోసపండు తోడిమికి అంటదు. పరిపూర్ణమైన మృత్యుబంధన నుండి విడుదల అయిన స్థితి. ఇది అమృతంతో అనుబంధం ఉంటుంది.

❖తల్లికి ముక్తిని ఇచ్చిన కపిలుడు, బ్రహ్మజ్ఞానికి జన్మ ఇచ్చిన దేవహూతి ధన్యులు.

❖సనాతనమైన బ్రహ్మవిద్య - సాంఖ్యయోగం

❖అనుగ్రహశక్తికే ప్రసాదం అని పేరు. పదార్థం భగవంతునికి నివేదన చేస్తే ప్రసాదం అవుతుంది. అది తింటే నీ మనస్సుకు ప్రసాదలక్షణం ఏర్పడుతుంది.

❖మహాత్ముల చరిత్రలు మన సాధనకు స్ఫూర్తి, మరియు మార్గదర్శకములు.

❖భక్తులు పూజలు భగవద్ అనుభూతితో చేస్తారు.

◆ధ్యానం, కీర్తన,అర్చన, భక్తితో కూడిన పరిచర్యలతోపరమాత్మను ఆరాధించాలి.

◆మానసిక ఉపచారము శ్రవణకాలంలో కలుగుతుంది.

◆మంత్రహృదయంతో మంత్రమూర్తిని ధ్యానించు.

◆శబ్దం పరమాత్మ అయితే, మంత్రాలు శబ్ద స్వరూపాలు, మంత్రమే దేవత. అంటే దేవతలు అందరు ఒకే పరమాత్మ నుండి వచ్చినవారు.

◆భగవంతుడు భావవర్ధనుడు, అభీష్టసిద్ధిదాయకుడు.

◆కట్టే నిప్పోలో వేస్తె భక్తి, నిప్పు వచ్చి కట్టెమీద పడితే జ్ఞానం.

◆భక్తుల ద్వారా భగవంతుని కథ వినడం రమ్యం మరియు ఆనందం.

◆లోకేశ్వరుని పాదం పట్టుకొంటే , లోకం నీ పాదంపట్టుకుంటుంది. అందరి బుద్ధులు నీ వైపు తెరిగేటట్టు చేస్తారు భగవంతుడు.

◆ధ్రువ చరిత్ర ఎవరు గానం చేస్తారో, వారు ధన్యులు. సంపద, కీర్తి , దీర్ఘాయువు , మనోనిశ్చలిత కల్గుతుంది.

◆భక్తి పేరు ధ్రువం, భక్తికి ఉండవలసిన లక్షణం దృడంగా ఉండాలి. ఆ ధ్రువం నిశ్చితం, శాశ్వితం.

◆"మహాభాగవతం నారదం" ధ్రువునకు నారదుడు బోధించినది. ఉపదేశించినది క్రియా యోగం.

◆ఒక వైజ్ఞానిక అంశాన్ని ఒక రమ్యమైన కథలో ఇవ్వడం మన ఋషులకు అలవాటు. అప్పుడు విజ్ఞానానికి రసత్వం వస్తుంది,మనం ఆస్వాధిస్తాము.

❖భాగవత కథాశ్రవణం వినడం మోక్షం కంటే గొప్పది, బ్రతుకు పరమార్థం భాగవతకథ శ్రవణం. ఇది వేదసంహితి, ఇష్టంగా, ప్రీతిగా వినాలి.

❖పురాణాలు తేలికగా కనబడతాయి. కాని వేదముకంటే గహనమైనవి. భావాలు అతి క్లిష్టమైనవి.

❖ఆధ్యాత్మికత అంటే సరిగ్గా బ్రతకడం, మన జీవనవిధానం మన మహాఋషులు పురాణాలలో, ఇతిహాసాలలో పుష్టిగా అందించారు.

❖యుగాలక్రిందటే మన భారత దేశం విజ్ఞానదేశం, విజ్ఞానశాస్త్రాలు వున్న దేశం, అందుకు మనం గర్వపడాలి.

❖జ్ఞానంయొక్క చేతుల్లో పాలన ఉండాలి, పాలన చేతిలో జ్ఞానం ఉంటే పాలన దెబ్బతింటుంది.

❖ప్రజాక్షేమమే ధర్మానికి నిదర్శనం, పాలన భోగం కాదు, భాద్యత.

❖ధర్మం కలుషితం ఐతే పంచభూతాలు తల్లడిల్లుతాయి.

❖ధర్మం ఉండాలి, తరువాత కృషి ఉండాలి, అప్పుడు భూమి మానవులకు కావాల్సింది ఇస్తుంది.

❖నిర్మలమైన ప్రకృతి, ఆరోగ్యవంతమైన ప్రజలు, సామరస్యమైన వాతావరణం, సామరస్యమైన పాలన అన్నది నిజమైన అభివృద్ధి.

❖పృధుచక్రవర్తి చేత భూమి వ్యవస్తీకరించబడినది,
కాబట్టి పృథ్వి అని భూమికి సార్థకం అయ్యింది.

❖భాగవతం ఒక విజ్ఞానశాస్త్రం, భోదనగ్రంధంగా విశ్వవిద్యాలయములకు తీసుకొనివెళ్ళాలి.

◈అనేక పుస్తకాల పెట్టు భాగవతం. మన కర్తవ్యాలు చేస్తూ, విష్ణువుని ఆరాధించాలి. అప్పుడు మంచి ఆలోచనలతో మన మనస్సు నిండి ఉంటుంది.

◈రామకృష్ణ పరమహంస అన్నారు: భక్తిని పట్టుకో , తరువాత కర్మ చెయ్యి. అంటే భగవద్ ప్రీతితో కర్మలు చెయ్యాలి.

◈రామకృష్ణ పరమహంస మాటలలో : కళ, విజ్ఞానం, తాత్త్వికత కలిసినది భారతదేశం యొక్క ఆధ్యాత్మికత.

◈స్వస్వరూప విజ్ఞానం, అహం బ్రహ్మాస్మి గురించి చెప్తుంది పురంజనోపాఖ్యానం.

◈ ఇది భాగవతం పరమహంస సంహిత◈

◈ కర్మలో వున్నప్పుడు భగవత్ స్మరణ కూడా జరగకపోయినా భక్తి ఉంటే భగవంతుడు తనంతతానై వచ్చి అనుగ్రహిస్తాడు.

◈ ఊహకి అందని పరమాత్మ అభిజ్ఞాతుడు, పరమాత్మ తప్ప మనకు ఏ బంధాలు లేవు.

◈ పసిపిల్లలు, పండుముదుసలు ఆలోచించి, ఆనందించే అద్భుత కథలను, అద్భుత జ్ఞానాన్ని ఎలాంటి కథల్లో చెప్పాలో తెలియచేసిన భారతీయ ఋషుల పాదపద్మాలకు నమస్కారము.

◈ కర్మ ఫలప్రదాత అయిన ఈశ్వరుడు కర్మకాలం లో కనబడడు, తరువాత కనిపిస్తాడు,సాక్షిభూతంఅయినవాడు ఈశ్వరుడు, ఫలంఇస్తాడు. సంపూర్ణం చేసినవాడు రుద్రుడు.

◈ జీవితకాలం అధ్యయనం చెయ్యవలసిన గ్రంధం భాగవతం, గ్రహిస్తే తరించిపోతాం.

- మహాత్ములతో సాంగత్యం అయితే మోక్షానికి ద్వారమవుతుంది.
- పిండాడం, బ్రహ్మాండం లో వ్యాపించిన ఈశ్వరచైతన్యాలు దేవతలు, హరిఅవతారములు అఖిల దేవతలు అన్నారు అన్నమయ్య.
- శ్రీవిష్ణురుపాయ నమశ్శివాయ :
యజుర్వేదంలో స్కంధోపనిషత్ లోనిది.
వేదసంప్రదాయప్రకారం ఉపనిషత్ వాక్యం. విశ్వానికి, బ్రహ్మాంకి అభేదం అని చెప్పడం తాత్త్విక అర్థం.

- కల్పిత బంధాలన్నీ మృత్యు బంధాలే, అవి విడిపించి అమృతసమానమైన నీ బంధం శాశ్వితం చెయ్యి అన్నది "మృత్యోర్ ముక్షీయ మామృతత్" (ఋగ్వేదంలో మహామృత్యుంజయ మంత్రం), క్రొత్తగా మనం
అమృతత్త్వంతో ముడిపడనక్కరలేదు,మనకి వుంది ముడి ఎప్పటినుండో, గుర్తించడం కావాలి.
- కర్మ యోగం అంటే కర్మను అంటుకోకుండా చేయడం, ఫలం ఈశ్వరార్పణం చేయడం, అనే నైపుణ్యం. అహంకారం, ఫలాపేక్ష విడిచి చెయ్యడం, క్రమంగా జ్ఞానం పొందుతారు.
- యోగకర్మ కౌశలం : ఏ దేవత గురించి ధ్యానం చేస్తున్న ఆ దేవతాభావం కాకుండా నారాయణుడే అన్న మానసిక భావన. అప్పుడు మనోమాలిన్యాలు, కర్మమాలిన్యాలు తొలిగిపోతాయి. చిత్తశుద్ధి కలుగుతుంది. దీనినే బ్రహ్మభావనతో యజ్ఞం చెయ్యడం అంటారు.
- నేపాల్ గండకి నది( చక్ర నది) లో

విష్ణువు సాలిగ్రామ రూపంలో వుంటారు, అత్యంత పవిత్రమైనది.

- పవిత్ర క్షేత్రాలను దర్శించడం మన చిత్తశుద్ధికి, భగవదనుభూతికి హేతువు.
- సాధకుని పరిపక్వత బట్టి అజ్ఞాన మాలిన్యం నెమ్మదిగా కడగబడి స్పర్శ అనుభూతి కలుగుతుంది. భావనాబలం ( చిత్తశుద్ధి) పెరుగుతుంది. గొప్పఅనుభూతి ఇస్తుంది.
- జీవుడు, జీవితం, ప్రపంచం అపరిమితత్త్వం అర్థం చేసుకోవాలి.
- బ్రహ్మ వేత్తలను దేవతలుకూడా నమస్కరిస్తారు. జీవన్ముక్తుడికీ, శివుడికి భేదం లేదు.
- ఋషభ రాజు పుత్రుడైన భరతుడు మహానుభావుడు, జీవన్ముక్తుడు. భరతశబ్దం భగవద్ వాచకం, భరతుడు పాలించిన భూతలం “భరతవర్షం” అనే పేరుతో ప్రశస్తి వహించింది.

.

